రాబోవు గ్రంథము.

"మేవాడ రాజకన్యక."

అను


ఆరంకముల నాటకము.

యిందు దేశభక్తి, పతిభక్తి, సర్వభూతదయయును
చక్కగా వర్ణింపబడినవి.

శ్రీ సీతారామ విలాస గ్రంథమాల.

ప్రథమ పుష్పము.

శ్రీ భీమవిలాసము.




ఇది శ్రీభాగవతమహాకవి కృతమగు మహత్త్రమహాత్మ్యమును

నేకాంక నాటకమున రచనాముగా

ఎలమర్తి శ్రీనివాసరాయనిచే

రచియింపబడి ప్రకటింపబడినది.



రామచంద్రపుర స్థిత మల్లిడి సత్యనారాయణరెడ్డిగారి
స్వకీయ 'రెడ్డి'ముద్రాక్షరశాలలో ముద్రితము.

1926.

 వెల రు **0—4—0**

—* కృతి *—

సీ॥ సిరులమించు వసుళాభరణాభరణుండను
శేషమాంబయుఁ గన్న చిరుత యెవతె
శ్రీరామమూర్తికి చెలియలోయన చైత్ర
సిత దశమిని బుట్టె చిట్టి యెవతె
అక్కని శారద జానకి చిన్నలా
యక్కల మక్కువలందె నెవతె!
మాటాడనేర్చు నొక్కటనే నిండు జీ
వితచర్య వినిపించె బిడ్డ యెవతె
సత్యవంతుని చానచాడ్పున సిరులొంద
ననగ సావిత్రి పేరెనయు నెవతె
ఏనాటి యల్పఫలాననో నాయింట
మురిపెము లారపెనే ముద్దుపట్టి
ఏజన్మసుకృత దుష్కృత ఫలాప్తినో నన్ను
నలరించి యేడ్పించె నా పెయెవతె
ఋణముతీర్చుకొనంగ నేతెంచి నట్లు మా
తేండ్లకే తనువు చాలించె నెవతె

గీ॥ అంబగర్భంబు వెడలిన యట్టి నేది
నట్టి వేళనె మాతేండ్ల కవల నట్టె
పుడమిగర్భముజొచ్చెనే ముద్దుపట్టి
తనకు ముద్దుముచ్చటలగన్గొన బ్రవాసి
యగుచుఁ దత్తరపడు తండ్రి యాసతెల్ల
జలధుఁ ద్రోసి తల్లి కడుపు వెలితిచేసి
యెంతు చూచిన నాయింట నెన్నియేని
గాంచి దుఃఖంచ నానవాల్లించి దివికి
జనియె నెవతె నా పెంపుడు మనుమరాలు
అల్ల సావిత్రి పేర వర్ధిల్లఁబుడమి
కృతినొసంగదొ నీచిన్ని కృతిని బ్రేమ॥

ఎలమర్తి శ్రీనివాసరాయడు.

శ్రీ సీతారామవిలాస గ్రంథమాల,

రామచంద్రపురము, తూర్పుగోదావరిజిల్లా.



రామచంద్రపురంబున నాటక కళాభివృద్ధిద్వారా బీద బాలుర విద్యాభివృద్ధిని ముఖ్యోద్దేశముగా గలిగి యేర్పడిన శ్రీసీతారామవిలాససభవారి యవలంబమున నీ గ్రంథమాల నూతనముగాస్థాపింపబడినది. బాషాభివృద్ధియును ఈసభవారి యుద్దేశములలో నొకటి. ఈగ్రంథమాలలో రెండుమాసముల కొకటిచొప్పున పర్యాయముగా నాటకమును నవలయును వెలువడుచుండును నాటకము సుమారు రు 1-0-0 వెలగలిగియుండును. నవల సుమారు 250 పుటలగ్రంథము రు1-0-0కి హెచ్చకుండ వెలగలిగియుండును. శ్రీసీతారామవిలాససభవారి శాశ్వతసభ్యులకింకను తక్కువవెలకే గ్రంథములియ్యబడును. గ్రంథమాల చందాదారులకు ప్రవేశరుసుము రు0—2—0 లు మాత్రమే. ప్రవేశరుసుము చెల్లించిన చందాదారులకు గ్రంథము వెలువడిన వెంటనే V. P. గా గాని లేక గ్రంథమాలయేజంట్లుమూలముగాగాని గ్రంథము నందింపజేసెదము. శ్రీ భీమవిలాస మనునేకాంకనాటకమును ప్రకటించి యిపుడే చందాదారుల కుచితముగా నొసంగుచున్నాము.

యన్. సోమయాజులు, కార్యదర్శి.	}	టి. చలపతిరావు, L. M. P అధ్యక్షుడు.

పీఠిక.



శ్రీ భాసమహాకవి కృతమగు నాటకములలో మధ్యమ వ్యాయోగమను నొక యేకాంకనాటకము కలదనివినుటయే గాక, మధ్యమశబ్దము చమత్కరించబడుటచే రసవత్తరముగా సాధించబడిన యందలి వృత్తమునుగూడ సంక్షేపముగావింటిని. ఆవ్యాయోగమునే యాంధ్రీకరింప కుతూహలముపడితినిగాని మూలముదొరక లేదు. కాని యిప్పటికి సుమారు మూడుసంవత్సరములకుముందొకనాడీకథనే స్వకపోలకల్పితముగా వ్రాయవలెనని యభిలాషజనించి సుమారు పదిదివసములలో నంకమును ముగించితిని. మఱికొంతకాలమునకు హిడింబాభీమసంవాదమునుచేర్చి కథఁబెంచితిని. ఇంతవరకు శ్రీభాసమహాకవి కృతమగు గీర్వాణనాటకమెట్లుండెనో సవిమర్శముగా చూచుటసంభవించదాయెను. 1924 సంవత్సరము జనవరినెలలో నేను బంగసపోయి నపుడు శ్రీశారదపత్రికా కార్యనిర్వాహకవర్గము వారు దీనిని విని యాపత్రిక ఫిబ్రవరి సంచికయందీయేకాంకమును బ్రకటించిరి. కాని హిడింబాభీమసంవాదభాగమును విడిచితక్కినదానినే ప్రకటించిరి. భాసకవికృతవ్యాయోగమును శ్రీచిలకమర్తి లక్ష్మీనరసింహకవివర్యులంతకుమునుపే యాంధ్రీకరించిరని యిటీవల వింటిని ''ఆంధ్రమిల్ట''నని ప్రసిద్ధివడసిన మహాకవివ్యాయోగము నాంధ్రీకరించెననివినియును ఊరుపేరులేనినాయీస్వకపోలకల్పితము ప్రకటింపబూనుకొనుటదుస్సాహసమే కాని రామరాయభూషణుఁడు ''ఏమహాత్ములుగల్గనిరవొం

దుసభలలోకవులకు నధికవిఖ్యాతిగల్గె'' అనిచెప్పినది యిందు సమన్వయించి నదియునుమేలే. అయినను కొందఱుమిత్రులప్రో త్సాహమున సాహసించి ప్రకటించితిని.

ఇదియట్లుండ 1921 వ సంవత్సరమున శ్రీ శ్రీవకుళాభర ణము వెంకటనరసింహముగారు గ్రామమునకు డాక్టరుగావచ్చి మూడేండ్లుండి 1924 ఆగష్టులో విద్యాభివృద్ధికై ఇంగ్లాండు పోయియున్నారు. వారికుటుంబము మాత్రమిచ్చటనేయుండి నాయింటనే నివసించుచున్నారు; డాక్టరుగారును మరలివచ్చు సమయమయినది. కాని నాదురదృష్టమువలన వారిసంతాన ములో కడపటి యాడుబిడ్డ ''సావిత్రి'' యనునది హఠాత్తుగా 1926 మార్చి 20 తేదీని ఉదయమున జబ్బుచేసి సాయంకాల ముననే స్వర్గమునకుపోయెను. ఈఆడుబిడ్డ జననము 1923 సం॥ మార్చి 20 తేదీ సాయంకాలము; చనిపోయి నదియునుగూడ మార్చి 20 వ తేది సాయంకాలమే. సుమారొకసంవత్సరము నకు క్రిందట మాటలాడనేర్చినది. అప్పటినుండి చనిపోవు నాటివరకును ఆబిడ్డచేసిన చర్యలద్భుతములు, అతిప్రౌఢము లును. ప్రతిదినమాచర్యలనుకనివిని యనుభవించినవాడనయ్యు నునేను వానినివర్ణింపజాలను. డాక్టరుగారు మరలిదేశమునకు వచ్చుసరికి వారికాబిడ్డను కనుపర్చలేమికి చింతించుచు నాశిశు వునకీ కృతి నిచ్చితిని. నాకవిత్వమెట్టిదయినను యీచిన్నిపా త్రమిట్లుగా సార్థకమయినందుకు సంతసించుచున్నాను.

రామచంద్రపురము,
10—5—26. } ఎ. శ్రీనివాసరాయుడు.

శ్రీరామచంద్రాయ మంగళం

—♦ శ్రీమధ్యమవ్యాయోగము ♦—

అను

భీమవిలాసము.

—*నాంది*—

(సూత్రధారుఁడు ప్రవేశించి)

చ॥ ధరణిసుతేశ కీశకుల తల్లజయాదవ భీమ శ్రీపరా
శరసుత మధ్వవేషముల సామయికంబుగఁదాల్చి దుష్టసం
హరణము శిష్టపాలనము నర్మిలిఁ జేయుచుధాత్రిఁ బ్రోచు నా
హరిగురుపాదకీర్ణ కుసుమాంజలి సభ్యులకిచ్చు హర్షమున్॥

మఱియును,

చ॥ తగవును ధర్మమార్గమ పథంబును దప్పఁగనీక యెప్పుడున్
జగములఁ బ్రోచు శ్రీహరి భుజమ్ములఁబుట్టితదాది బాల్యమున్
సగరదిలీపముఖ్య నృపసత్తములందొగి వెళ్లబుచ్చి యా
భృగుకులరామ, దైత్యకులభీమరఘూర్వహరామ, రేవతీ
సుగుణవతీశరామ, బకసూదన భీమపరీతకాల మం
దగణితపాపభూమి పదశాస్యసుయోధనమాగధాది దై
త్యగణవిదారణ క్రియల యౌవనమంతయు ధారవోసి నా
డుఁగ మఱినేటిదన్కను ఖలుల్చెలరేగి శ్రుతిప్రసిద్ధ ధ

ర్మగతులఁగూలఁద్రోయుచుఁగరమ్ముసధర్మతమోభరాన నిం
పఁగసకలావనీతలము వార్ధకభారమునన్మునింగి న
ట్లగుపడు క్షాత్రభానుఁడుదయంబగుఁ గావుత వెండియుం ధగ
ద్ధగితమయూఖగుచ్ఛముల తామస సంతతిరూపుమాపుచున్
నిగమనిగూఢ ధర్మసరణీ నివహంబులఁ గ్రమ్మరించి యో
పుఁగఁబ్రసరింపఁజేసిసుమపుంజములన్ వికసింపఁజేయుచున్॥

[అవి కుసుమాంజలిఁజల్లి తెరవంకఁజూచి]

సూత్ర—పారిపార్శ్వకా! ఇటురమ్ము.

పారి—(ప్రవేశించి) ఇదిగోవచ్చితిని యాజ్ఞాపింపుఁడు

సూత్ర—ఇదిగోచూచితివా! సభాసదులందరు దయచేసియున్నారు. వీరికాలస్యమగుచున్నది. కావున నాటకప్రదర్శనమునకై రంగస్థలమలంకరించితివా?

పారి—కొంతవరకమర్చితినిగాని, మీరు ప్రదర్శింపఁబోవునాటకమేదియో తెలియమిసమగ్రముగా నలంకరింపలేకపోతిని.

సూత్ర—అతిదీర్ఘకాలములో ముగియునొక చిన్ననాటకమునుప్రదర్శింపవలసినదని సభాసదులేసెలవిచ్చినారు. కావున మధ్యమవ్యాయోగమను నేకాంకనాటకమును బ్రదర్శింపఁదలచితిని. కావున దదుచితసంభారంబుల సమకట్టుము.

పారి—వానలుకురిసినపిదప మదుళ్లపైఁ జికిలింతమొలచినట్లువెలువడుచున్న నాటకములకీనాడు కొదువలేదు. కాని యీనాటకమును రచించినవారెవరు!

సూత్ర—ఎలమర్తి శ్రీనివాసనామధేయుండగు నొక మధ్వకులస్థుఁడు.

పారి—(ఆకాశమువంకచూచి స్మృతినభినయించుచు) ఎవరయ్యా! శ్రీ-ని-వా-సు-ఁడా- చిన్ననాటనుండి నాటకాభినయమందే కాలముగడపుచున్ననా జ్ఞప్తియను మహారణ్యమధ్యమునందు కంచుకాగడాలువేసి వెదకినను నీయనపేరెక్కడను గనబడుటలేదు.

సూత్ర—అగునదినిజమే ఆతనే యిట్లు చెప్పుకొనియున్నాఁడు.

చ॥ కవియనుగాను, బండితుఁడఁగాను రసజ్ఞుఁడఁగాను సాహితీ
కవికులసార్వభౌమ పదకంజ సుసేవకుఁడై నగాని కే
యవియుఁగృతుల్రచించి యశమందఁగ లేదురసజ్ఞులార మీ
చెవులకు నెట్లు వాకృతిరుచించు నగుంచును మిమ్ముకించుకన్॥

పారి—(వికటముగానవ్వి) అట్లయిన నతఁడేల నీశ్రమముపడవలెను. మనలను విశేషించి యీసభికులనేలఁ గష్టపెట్టవలెను?

సూత్ర—ఈశంకయతనికి కలుగకపోలేదు. కావుననే యిట్లుచెప్పెను.

తే॥ గీ॥ కృతుల సుతులను గనుగోర్కెలెవరికుండ
వట్టిచాపల్యమున బుట్టినట్టి దీన
రసములేకున్న పెద్దలు వినువకొక ము
హూర్తమాత్రము చెవులిచ్చి యోర్వఁగగును॥

పారి—సరి! సరి! రసమే లేకున్న నింకదీనియందేమి గుణముం గలదని సిగ్గుమానుకొనవలెను.

సూత్ర—దానికినియొకింత సమాధానమునతనే మనవి చేసికొనియున్నాడు.

చ॥ ఒడలనొ బుద్ధినో కొని యోగముచేఁబగ లెల్లఁగష్టముల్
పడిశ్రమమింతఁ దీర్చికొనువారలు బస్సిన తెల్లవారు న
ట్లుడుగు ప్రదర్శకంబులకు నోడును రేగఁగనట్టి వారికీ
బుడుతకతల్ శ్రమమ్ము వెలిపుచ్చునునిగ్ర కొరంతసేయకే॥

అంతియెగాక యిందలికల్పన భాసమహాకవి కల్పితమగుటచే సభాసదుల మనంబుల రంజింపఁజేయనోపునని తలంచెదను. కావున నింక కాలహరణముచేయక సంగీతము నారంభింపుమని కుశీలవుల కాజ్ఞాపింపుము.

పారి—సరే! ఈదినములలోఁ బురాణములు లేవు, పుణ్యకథాశ్రవణములు లేవు, బ్రతుకుతెరువునకై సేవకవృత్తినవలంబించినవారును గొంచెము విశ్రాంతిదొరకినపుడెల్ల బేస్తాడుకొనినమేలనినవారున్న యీకాలమందు మీనాటకములకెవరు వత్తురుగాని యాగొడవనాకేల! ఏఋతువునాశ్రయించి గానముం జేయమనెదరు?

సూత్ర—ఎప్పటిదో యేల నీశరదృతువునే యనుసరించి గానముచేయుఁడు. ఇదిగో యీశరదృతువునందు:-

చ॥ జలజహితస్ఫురణ జాలముచేఁ జనియుంచి యాతనిన్
జడమతిఁబల్కెఁ బై కొనగసాగితి నేటికిజీవితంబు ఛీ


నిలువఁగ రాదటన్న గతినీరసమై ఘనపంక్తిముక్కలై
వెలవెలఁబారి వాతగతివెంబడిఁబర్వెడుఁ గంటికింపుఁగాన్॥

(తెరలో) అయ్యా' త్వరపడుఁడు త్వరపడుఁడు ' ముని బృందములో దేవర యుధిష్ఠిరమహారాజుగారు ధౌమ్యమహర్షి చేయు యజ్ఞమును జూడఁబోవుచున్నారు.

సూత్ర—(అదివిని) ఇంకేమి మనమిత్రుఁడు యుధిష్ఠిర వేషమునుదాల్చి రంగస్థలమునకు వచ్చుచున్నవాఁడు. కావున మనమును దదనంతరకర్తవ్యమునకై పోవుదముర మ్ము.

[అని నిష్క్రమింతురు.]





—♦ శ్రీమధ్యమవ్యాయోగము ♦—

అను

భీమవిలాసము.



ప్రథమాంకము.

—* రంగము:—ద్వైతవనము. *—

[భీమానుగమ్యమానుండై కొందరు బ్రాహ్మణులతో ధర్మరాజు ప్రవేశించును.]

ధర్మ—అయ్యా! బ్రాహ్మణోత్తములారా!

మ॥ శతకుంభాఖ్య మహామఖంబునకు దీక్షంబూనెదన్నీవు సా
  క్షితసోదర్యసతీ సమేతుడగుచున్ శీఘ్రంబవిచ్చేసి త
  త్క్రతుశేషాశనపూతులై మఱలి యేగంగోరితంచున్ బురో
  హితులాధౌమ్యులు బిల్వనంపెనను నెంతేబ్రీతిమైవింటిరే॥

మఱియును,

ఆ॥ వె॥ యజ్ఞమునకుఁ బోవనగుఁ బిల్వకయెయట్టి
    యెడనుబిల్వనంపె నింటిగురువు
    క్రతువుజూడనదియుఁ గడుఁ గ్రొత్తదింకను
    సంశయింపనేల జనక మనకు,

కావున శీఘ్రముగాపోయి యానూతన క్రతుప్రయోగంబుల యథాక్రమంబుగఁ జూడ వేడుకపొడముచున్నది. మీరునువిచ్చే యుదురుకదా బుధవర్యులారా!

బ్రాహ్మ—రాజోత్తమా! యింతకంటె గోరదగినదేది? విశేషించి కొందఱమార్త్విజ్యమునకై లబ్ధవరణులమైయుంటిమి. కావున యజ్ఞవాటమునకుఁ బోవ మేమును దత్తరపడుచున్నారము.

ధర్మ—అట్లయిన మనముతోడనే బయనమగుట యుచితమనితోచుచున్నది. (అని తెరవంకజూచి) ఎవడుఁరా అక్కడ?

సేవ—(వచ్చి) స్వామి ? యేమిశెలవు ?

ధర్మ—రధములు సిద్ధముగానున్న వేమో చూచిరమ్ము.

సేవ—(పోయివచ్చి) దేవా సర్వమునుసిద్ధముగానున్నవి.

ధర్మ—బ్రాహ్మణోత్తములారా! తమకుముందు జనుచుండుడుగాక! ఇచ్చట యాశ్రమరక్షణార్థమై తగువారిని యోగించి మేమును మీ వెనువెంటవచ్చెదము.

బ్రాహ్మ—(నిష్క్రమింతురు.)

ధర్మ—తమ్ముడా! భీమసేన!

క॥ గురునాజ్ఞ యజ్ఞమునుగన
నరుఁగఁగవలెఁగాదె మనము నందరమిందె
వ్వారినుంచెదవో యాశ్రమ
పరిరక్షణమునకుఁ దగినవారల ననుజా॥

ఏమనిన

చ॥ వనచర ఘోరసత్వముల బాధలమాటలటుండనిమ్ము తే
యనువున నైనను న్మనలకంతయొయింతయొ కీడుచేయనే
మనమున నెంతురాదురభిమానులు కౌరవులుండదీయు లెం
దును మనమేమరం జనదు దుష్టనిశాటవనప్రభంజనా॥

భీమ—అట్లయిన అన్నయ్యా! యాశ్రమ రక్షణార్థమై నన్ననుమతింపుడు.

క॥ అయోధన మతి నికటము
వ్యాయామం బొక్కపూట నైనను నాకుం
జేయకమనసొప్పదు మన
దాయలు కడు నప్రమత్తతను మెలగుటచేన్॥

మఱియు నొక్కవిశేషంబుకలదు.

మ॥ మనమిందుంటిమటన్న ధైర్యమున నీమార్గంబుగా నెందరో
    జనువారిదెస నాదెసన్ మునిజను ల్సంసారు లేకీడు మూ
    డునో యెవ్వారికి నెట్టి వేళల నిశాటుల్పుట్టి బాధింప(ఁ)
    జ్జన సంరక్షణమందు పేక్షమనకుం ధర్మాత్మజా! కూడునా॥
కావున నేనిందుండిన నట్టియిక్కట్టులంజిక్కువడిన జనులసంర
క్షణంబుకూడసిద్ధించును. ఈరెండు హేతువులచేతను నన్నిందే
యుండనాజ్ఞ యొసంగ వేడుకొనుచున్నాఁడను.

ధర్మ—భీమన్నా! నీవుచెప్పినది కడుయుక్తియుక్తముగా
నున్నది. కావున నీవిందుండుము మేము పోయివచ్చెదము
(అని నిష్క్రమించును.)

భీమ—(కుడికన్నదరుట సూచించి) నేడేమొకో, మాటి
మాటికి నాకుడికన్నదరుచున్నది. ఎట్టిశుభసందర్శనమగునోకో
తెలియఁజాలకుంటిని. అయినను గేవల ధర్మస్వరూపులగునన్న
గారి యాజ్ఞాపాశబద్ధుండనై గౌరవ మహామహీధరోత్పన్నంబై
ద్వాదశ వర్షమితంబగు నీవనవాసక్లేశనిర్ఝర ప్రవాహవేగంబు
నంబడిపోవు నాకెక్కడి శుభంబులు! ... ఏమోకానిమ్ము.
కాని యింతవట్టునిజమ్ము. [తిరిగి
మ॥ పదుమూడేండ్లుచనంగఁగుప్పసముల న్వ్యాళంబులూడ్చుంగ
    ప్రిదులంజేసి మదగ్రజాత దృఢ నిర్దేశాఖ్యబంధంబు పెక్
    గదచేతన్ ధృతరాష్ట్రదుష్టకుల కాంతారంబుఖండించి ద్రో
    వదిక్రోధాగ్నికినింధనంబులు గనొప్పంగూర్చి నే కాల్చెదన్॥

కావున నేనిప్పుడాబయలునకుఁబోయి వ్యాయామముచేయు చుండెదను. (అని నిష్క్రమించును.)

[ఇంతలో తెరలో]

నాయనా! శార్ఙ్గధర, ముందుపోబోకుమోయి యీప్రక్క నుండి యేమృగము వచ్చునో.

[అని వినబడుచుండగా నొక యువకుడునతని వెంబడించి యొక స్త్రీయును ప్రవేశము.]

[వారిని వెంబడించి యొకవృద్ధబ్రాహ్మణుడును వానికుమార్త్యర్ధను ప్రవేశము.]

బ్రాహ్మ — నాయనలారా! నాకుమిగుల నాయాసము గానున్నది. కొంచెముసేపు శ్రమదీర్చుకొని పోవుదము రండు.

[అని అందరు కూర్చుండుదురు.]

[ఇంతలో వేఱుప్రక్క నుండి ఘుటోత్కచుడు ప్రవేశము]

ఘుటో — "నిన్నటిదిన ముపవాసముంటిని. నేడు పారణచేయవలయును గావున నాహారార్థమై యొక్కనరుని దీసికొని ర"మ్మని మాతల్లి యాజ్ఞయిచ్చినది. కాని

చ॥ తిరిగి యరణ్యవీధులను దెన్నులఁ గాచితి నింతసేపు నొ
క్కరుని స్పృశబ్దవాచ్యునటఁ గానఁగనైతి నదేమి పాపమో
కరమము క్షుధార్తయై జనని గాసిల కుండునె యింతలోన న
బ్బురము ఘుటోత్కచుండు నొకపూటశనంబిడ లేడె తల్లికిన్.

ఇందిది మరియొక విచిత్రము. ఉపవాస మట! నర మాంసమున బారణయట. "ఉపోషితస్య వ్యాఘ్రస్య పారణం

పశుమారణం" అను లోకోక్తి పూర్ణముగా నిందు సిద్ధించినది (ఆలోచించి) నైజగుణ మెవ్వరికిని దప్పింపరాదు.

మ॥ వరిముల్లంతయు జీవహింసకు సహింపంబోని ధర్మాత్మజుం
డరయన్ బావగు నీపెకున్మరదియౌ న్రాక్షకీశ్వ విధ్వంసియౌ
నరుడా పైబక వైరి ప్రాణవిభుడే నాతల్లికిట్లైనన్
నరమాంసం బుపవాస పారణవిధిన్ గర్తవ్యమై తోచెడిన్

(పరికించి చూచి) అదిగో దూరమున నెవ్వరో కూడి యున్నట్లగపడు చున్నది. తిరస్కరిణి నవలంబించి చూచివచ్చెదనుగాక (అని పోయిచూచి వచ్చి) అమ్మయ్య! ఇప్పటికి నేను ధన్యుడ నైతిని, ముగ్గురు కొడుకులతో వృద్ధులిద్దరు వచ్చుచున్నారు, అబ్బబ్బా యీవృద్ధులనుగాని, యీబాలురనుగాని, నేనెట్లు నిర్దయతం గొంపోవ గలుగుదును కాని నరమాంసభక్షణమందు నాకు జాపల్యము నశింపలేదు. తత్రహి

ఉ॥ మధ్యమ పాండుజుం డమర మాన్యుడు తండ్రి సరాశనో
రాధ్య హిడింబతల్లి యొక ప్రక్కనుహింసకు రోయుబుద్ధి హా
స్మధ్యమునందుఁ గ్రొత్తనర మాంసపు బెన్రుచిహింసకీడ్చుచు
న్నాస్థ్యము జన్మవాసన లసంభవమా ప్రకృతిన్ త్యజింపగన్

వీరు సమీపించువరకును దిరస్కరిణి నవలంబించి యుండెదను.

[అప్పుడు స్వాధ్యాయమును వల్లెవేసుకొనుచు బ్రాహ్మణులు వత్తురు.]

ఘటో—(అదివిని) ఓహోహో! వీరు బ్రాహ్మణులు కూడనా!

గీ॥ పాతకంబుల దొడ్డది ప్రాణిహింస
యందు మానవహింస యత్యధికమంద్రు
బ్రహ్మహత్యకు మించి పాపంబుకలదె
వృద్ధవిప్రకుటుంబంబు వీరుజూడ ॥
యిందెవ్వరిని జంపువాడను ?

[ఇంతలో వారుసమీపించి పోవుచుండ మెల్లన దిరస్కరణిని బాసి వారిని వెంబడించును. వారుభయపడి గుసగుసలాడుదురు. మధ్యమధ్య ఘటోత్కచుఁడు తిరస్కరణిని బూనుచుండును. ఇట్లుకొంతవడికి]

జేష్ఠు—నాయనా ! మనలనొక రక్కసుఁడు వెంబడించుచున్నాడు.

కని—అమ్మా ! పెద్దరాక్షసుఁడు మనవెంటవచ్చుచున్నాడు. నాకుభయమగుచున్నది. (అని తల్లినిపట్టుకొనును.)
[బ్రాహ్మణులు కలసి యొరగిలిపోవుదురు. ఘటోత్కచుఁడు నిలచిన నిలచుచు పోయిన వెంబడించుచు మధ్యమధ్య తిరస్కరణిని యవలంభించుచుండును,]

వృద్ధు—(ఆత్మగతంబున) అయ్యో ! యీదుష్టనిశాటుఁడు మనలను జంపుటకే వెంబడించుచున్నవాఁడు. ఇదినిశ్చయమే. ఎట్టివేళనిల్లుబయలు వెడలితిమో ! మిత్రిగృహమునకు శుభకార్యమును జూడబోవ సపుత్రకళత్రముగాఁ బ్రాణహాని కలుగునట్లేయున్నది. యింకేదిదిక్కు ?

ఉ॥ మువ్వుర సద్గుణాన్వితుల బుత్రులఁగంటిఁ గృపాప్తధర్మముల్
నివ్వరిముల్లుపాటి ఘుష లేకయె సాఁగఁగఁగంటినింక నీ
మువ్వురి చేతిలోఁ దనువుపోవఁగఁ జూచెఁ; దైత్యువాతనే
నివ్విధినాలు బిడ్డలును నెల్లరుఁగూలు టెఱుంగనైతిఁగా॥

అయ్యో! దైవమా. యీయల్ప కుటుంబమున కొక్కట సంఘమరణమేర్పరచితివే! ఓచతురాస్యా! నీపేరు సార్థకమైనది. సుమా?

చ॥ ఎనయఁగ నష్టనష్ట సృజియించితివేగద నన్ను భార్యనుం
దనయులనైన నెల్లరను దైత్యముఖంబున నొక్కసారిగా
గనబడుమంచు వ్రాసితివి కట్టడి బ్రహ్మరో మానొసళ్లనొ
క్కనియెడ నైనను స్మరుపుకల్గదు నీకదియేమి చోద్యమో॥

అయిన నిందువిరించి చోద్యమేమున్నది. ఇదియంతయు మా మాకర్మలిపాకమే.

ఉ॥ ముంగడ రాగలట్టిగతి పోఁడుము లెంచక జీవు లెంతయున్
వెంగలులై పొనర్చెద రనేకవిధంబుల దుష్కృతంబు లా
పంగల వారలా నెఱయపండిన దత్ఫల పాతవేగమె
బ్భంగిని, దమ్మిచూలి యిక వ్రాయసకాడన జెల్లునేకదా॥

భార్య—నాథా! పోయిన మనకును, పితృదేవతలకును దోసెడు నీళ్లొసగుటకీ మువ్వురు కసుగాయలనైన కరుణించి విడచునేమో కనుగొనుడు.

బ్రాహ్మ—అయ్యో! వరమాంస భక్షకులకు కరుణకూడనా! యెంత వెర్రిదానవు!

ఉ॥ కాయలలోఁ గడున్ ముదురుగాయలఁ ద్రోసి కరంబు పూపలన్
గోయమె చాలు హెచ్చగను కూరకు రుచ్యములంచు నట్లులే
బ్రాయపు కాయ లేరుచితరంబగు నేమొకొ దైత్యజిహ్వకున్
మాయిరు దేహముల్ వడలు మాంసపు కట్టెయిరుచ్యమానుకో॥

కానినాకొక్క యుపాయము తోచుచున్నది. (అనిరహస్యముగా) ఈసమీపముననే పాండవులయాశ్రమము కలదు. కావున మన లోనొకరైన దప్పించుకొని బోయి వారిని శరణుజొచ్చిన మన మందరమును బ్రతుకఁగలుగుదుము.

భార్య—అయ్యో! పాండవులందరు యజ్ఞమునుజూడ ధౌమ్యాశ్రమమునకుఁ బోయిరని దారిలోనొక వటువుచెప్పెను. మీరు వినలేదా?

జ్యేష్ఠు—నాయనగారూ! ఇదినిశ్చయమే, మీరుపరాకుగా వినియున్నారు.

బ్రాహ్మ—అట్లయినమనకు సంఘమరణమునిశ్చయమే. (అనికొడుకులదిక్కుగా)

ఉ॥ ఎన్నఁడొ పెండ్లి జేతు మువురింతులగూడి సుఖంపనింటనే
నెన్నడొ జూతు మన్మలను నెత్తెదనంచును బొంగుచుంటినో
చిన్నికుమారులార గడె సేపిక సెల్లభవచ్ఛరీరముల్
కన్నులఁ జూతు రక్కసులు కాల్చుచుఁ బేల్చుచు నారగింపగన్॥

భార్య—అయ్యో! అనేకకష్టములకోర్చి కని పెంచితిని. అట్టి మిమ్ము రక్కసులు విరుచుకుని దినుచుండఁగనులారచూచియెట్లు సహింతునోయి తండ్రీ! (అనిముగ్గురను కౌగలించు

గొనియేడ్చును) అదిచూచి పెద్దపెట్టున నందరును యేడ్చి మూర్ఛిల్లెదరు.)

ఘటో — (తిరస్కరిణినిబాసి) అబ్బబ్బా యీకుటుంబిని దుఃఖము నాకడుపును దహించుచున్నదే.

ఉ॥ ఱెక్కలురానిపిల్లలను తీర్చ్వనదన్నుక జోవఁడేగదార్
బొక్కుడుశారి కల్పగిది పుత్రులఁజావఁగలంచి డెందముల్
వ్రక్కలుగాఁగ భూమిపయి వ్రాలినయీముదుసల్లి పాటయో
రక్కసుఁడైన నా కటికి రాతిమనంబును నీరుజేసెడిన్॥

తల్లి: హిడింబ!

చ। అతిబలశాలి నాతనయుఁడాతనికెందు భయంబులేదటం
చతిదృఢచిత్తవై మసలుదంబరొ; నన్నుబలాఢ్యుఁడొక్కఁడీ
గతిని బలాత్కరింప దుదిగాసిలకుంసువె యిల్లనీవునో
దితికుల వర్ధనీ! యెటులదెంపువహింపుదు వీరిఁజంపఁగన్॥

వేరొక బలాఢ్యుఁడు నన్నుజంపునన్నమాట సంశయాస్పదము. కాని విప్రశాపమునకు తిరుగులేదుకదా! కావున వీరునాకు శాపమిచ్చెదరేమో! ఎట్లయినను మాత్రాజ్ఞానిర్వహణమున కీడుమూడునను సంశయమునాకేల, ఇందుదైవమేసాక్షి.

బ్రాహ్మ — (మూర్ఛలోనుండియే) ఓయి క్షాత్రపోత్తమా! కుత్రలను జంపకుము. ఇదిగో మాద్దంపతుల నిద్దరిని జంపి మామాంసమును యథేచ్ఛగాఁ దృప్తితీర భుజింపుము. మేముబాంధ్లకనుల ముందర షోవవలసినదారముకద్దా? (అని పలవరించును.)

ఘటో—అయ్యో! యీముదిబ్రాహ్మణుఁడు పలవరించుచున్నాడు. భీతియట్లు చేయునుగదా?

గీ॥ సర్వవిధముల వీరిని జంపనాకు
చేతులాడవు నేనేమి సేయువాఁడ
నరయ మాతాజ్ఞఁ ద్రోయఁగ నర్హమగునె
ముందుఁ బోనుయ్యి వెన్కకుఁ బోవగోయ్యి॥

ఈసమయంబున వేరొక్కమనుజుండు దొరకిన వీరిని విడిచివేతునుగదా?

జ్యేష్ఠు—అయ్యోతల్లి! పోవుచుంటివా ఓరాక్షసోత్తమా! ఆగుమాగుము. శల్యావశిష్టమగు నావృద్ధశరీరమున నీకేమి తృప్తికలుగును. నన్నుజంపి భక్షింపుము. (అని పలవరించును.)

ఘటో—వీరింకను మూర్ఛనుండి తేలకున్నారే. ఇట్లనే చుట్టబెట్టి వీరి నెల్లరఁగొంపోవుదమన్న నేమొకో నామనసొప్పకున్నయది. కాని (అనిక్షొంచమాలోచించి) అనవరత పిశితాశనులగు రాక్షస దౌహిత్రుడనయ్యును నాకీకరుణయేల కలుగవలెనో. ఇది కేవలమసంభవము.

మ॥ మనుజప్రాశనకర్మ మెన్నఁగుల ధర్మంబేకదా యాపయిన్
జననీశాసనకార్య నిర్వహణమన్నన్నాకు విధ్యుక్త మిం
కేనుశంకింపఁ బనేమి నాదయవృథా శోకుండ నిందొక్కనిన్
మనుజుం జేకొని బోదునీయెడల ధర్మవ్యాధుఁడే సాక్షియా॥

భార్య—అయ్యో! నాథా! పోవుచుంటివా? క్షణమా

త్రమైన నీవైధవ్యమును భరింపఁజాలను. రాక్షసా! నాప్రాణ నాథుని విడిచి ముందునన్ను గొంపోయిచంపుము.
(అని పలవరించుచు గోలుగోలున యేడ్చి లేచును. ఆకలకలం బున నందరునుమూర్ఛ తేలి యేడ్చుచుందురు.)

ఘటో—(సమీపించి) ఓయీవృద్ధుఁడాయిటువినుము. నీవెంతవిచారించినను గార్యములేదు. కాని

గీ॥ కనికరముపుట్టెమీయెడఁ గాన నేవు
రందునొక్కని నాతోడ నంపితేని
బ్రతుకవచ్చును మిగులు వారలుసుకముగఁ
దప్పితేని గుటుంబమంతయు నశించు॥

కావున నదియాలోచించుకొని శీఘ్రంబు మీ లోనొకరు నా వెంటరండు.

బ్రాహ్మ—అమ్మయ్య! ఇప్పుడునాకు కొంచెమూరట గలిగినది. మాయేవురియందొక్కరి ప్రాణహానికైన మనసొప్పదు కాని, స్వల్పనాశనమున కొడంబడి కుటుంబనాశనమును దొలఁగించుటకర్తవ్యము. ఆరముగ్గిన పండువంటి నాదేహంబు నొసంగి వంశవృద్ధికరులగు బాలకుల ప్రాణంబులరక్షించెద.

చ॥ కడపితిఁ బెక్కువర్షములఁ గాంతనుగూడి గృహస్థధర్మినై
బుడుతల వంశవర్ధనుల ముప్వురఁగంటిని వార్ధకంబుపై
బడె నికనెట్టికష్టముల పాల్పడనానొకొ యుండ నుండనీ
వడుగులు నాలియుంగనగ బ్రాణముపీడుటనాకుమేలగున్॥

(అని పుత్రులవంక దిరిగి)

కుమారులారా! మాంసాశనులకుఁ గరుణకలుగునాయని సంశ
యించితిరిగాని "గుమ్మరావమున నిత్తడిముంత" దొరకినట్లి
తఁడు నిశ్చయముగా రాక్షసకులమునఁ దప్పఁబుట్టినాఁడు,

తే॥ గీ॥ ఏవురుంటిమిమనుజుల మిందునందు।
దనకునొక్కఁడే చాలునంచనిరొ నితఁడు
ధనముపాలిర దొసకిన దానునొక్క
పిడికెడేఁగాని దనివొందు వెఱ్ఱిపగది।

అయిననిది యాతనివెఱ్ఱితనముకాదు, నిర్హేతుకజాయమాన
మగు నీతని కరుణయే మీపునర్జన్మమునకుఁ గారణమైనది,

చ॥ జలజభవుండు మీనొసటఁ జావగవ్రాసిన పెద్దవ్రాలుఁదాఁ
దుడిచియొసంగెమీకుఁదయతోఁబరిపూర్ణశతాయువీమహో
జ్జ్వల రజనీచరేశకుల వార్ధి కళానిధి బాలులార! వేఁ
దొలఁగుడు మీరుమీజనని తోడుత నింటికి నన్నువీడుడీ॥

(అని ఘటోత్కచుని వంకదిరిగి)

దానవోత్తమా కొంచెముసేపునన్నుమన్నింపుము, నాబిడ్డలకుఁ
జెప్పవలసిన కడసారిపలుకులను జెప్పివచ్చి నీవెంటవచ్చెదను,
(అని కొడుకులదిక్కుగాదిరిగి) నాయనలారా! ధర్మాత్ముడగు
నీదైత్యకుమారునిఁ జిరకాల మాపరాదు కావున కాలానుసార
ముగాఁ బ్రాప్తమైన మరణంబునకు సిద్ధుండనై సంక్షేపముగా
నాకడసారి పల్కులను జెప్పెద వినుండు, [లున్

చ॥ కుడువఁగ నప్రయత్నముగఁ గూడునుదుఃఖములు న్సుఖంబు
దడయక పూర్వకర్మ పరిణామములై, మరివానియొత్తిడిన్

విడువఁగరాదు ధర్మము వివేకి; సమస్త గృహస్థధర్మముల్
నడుపుడు తండ్రి! మీ జనని నన్నుఁగ జూచుచు నప్రమత్తులై॥

మరియును "నాబ్రహ్మ వర్ధతే క్షాత్రం నాక్షాత్రం బ్రహ్మ వర్ధతే" అనగా

గీ॥ బ్రహ్మతేజంబు లేకకొంత పాలుగాని
క్షాత్రమును, క్షాత్ర తేజమ్ముఁ గలియనట్టి
బ్రహ్మతేజమ్ముఁ బుడమిని బ్రబలవనుచు
మనువు నడిపించె దానిఁగనే తనయులార !

ఇందుకు మనప్రకృతావస్థయే నిదర్శనము, కావున యిం, తటినుండియైన దగునంత క్షాత్రమునుగూడ సేకరింపఁ బ్రయత్నింపుఁడు.

ఇంక సమస్తధర్మములకు నుత్తమమైనదియును, యిహపర సాధనంబయినదియునగు నొక్క ధర్మసూత్రమును జెప్పుచున్నాను.

చ॥ పుడమిని గామలోభమద మోహాతిమింగిలనక్ర పూర్ణమై
కడవఁగరానిదై కడునగాధము నైభవఘోరవారిధిన్
గడపెడు పెద్దనావ మురఘస్మరు శ్రీపదసేవ, దానినిన్
విడువకుఁడయ్య యెన్నఁడును; వీడుడు నాపయి ప్రేమమింకికన్॥

(అనికుమారుల ముద్దుఁగొట్టుకుని భార్యవంకఁదిరిగి)

సాధ్వీమణీ! నీవు నా మార్గము ననుసరించుట న్యాయము కాదు.

ఉ॥ ఆరిన పండుదే నిముసమైనను రాలకపోదు, తీర్పగన్
సారము పీల్పఁగాబడు విసర్జితమయ్యెడు పిప్పిబోలునన్

గూరిచి శోకమొందకుము కోమలి యీ మన మాటి నాత్మజాం
కూరములన్ ఫలోన్ముఖతకుం దగు పోషణమిచ్చి పెంచుమీ॥

భార్య—నాథా! నన్ను విడిచిపోయెదరా! హరి హరీ! యీ వైధవ్యమును క్షణమాత్రమైన నేను భరింపజాలను. పతివ్రతలకు పత్యనుసరణము వ్రతమైన నిర్దైత్యోక్తముండిచ్చిన వరమును అనుసరించి రెండు ప్రాణములు గోలుపోవనేల? కావున ననుభూతఫలంబగు నా శరీరమును దానవోత్తమునకొసంగి యక్షిలకుటుంబ నాశమును తొలగించెదను, అనుజీవమునకును వాసిని మరణము కోరతగినదికదా! కావున నాకనుజ్ఞ నొసంగుడు (అని పతికడ్డపడును.)

జ్యేష్ఠు—నాయనా! తల్లీ! ఇదియేమి వెర్రి! కడుపున బుట్టి మహాజ్ఞానవర్తులగు ముగ్గురు తనయులుండ వృద్ధులయిన తలిదండ్రులీరేల మృత్యుముఖంబున బడవలెను,

చ॥ ముదిమిఁ గుటుంబభారమును మోయుదురంచును బ్రాప్తమైన
యాపదలకు నడ్డపడుదురని బాపలకై దలిదండ్రులాస జెం
దేరిదె ముప్వసంగలసు జ్యేష్ఠుఁడుయుక్తవయస్కుఁడుండనే
మిదిసి శితాశి క్షిల్బిషము వృద్ధుల నిచ్చుకొనంగఁ గర్మమే।

మఱియును,

సీ॥ బహువర్షములుగఁ బైబడిన కుటుంబ భా
రము దిగిచి తన శిరాన దాల్చి
స్నాన సుఖాసన పాన భోజన ముఖ
విధుల నిత్యమును సేవించుచుండి

యలయఁగ నీయకయుంబను జనకుని
వార్ధక్యమున సేయవలయుఁ బూజఁ
సుతులయందును వయోయుతులకు ముఖ్యమ
దెట్టి యిక్కట్టుల నీదియైన
గీ॥ అట్టిచో మిమ్ము వృద్ధుల నట్టడవిని
యసురకెర యిచ్చి కటకటా యనదనగుచు
ప్రాణములఁ గాచుకొనునట్టి పాపినొక్క
యంబ! నాయనా! నాదుకాయంబు స్థిరమె॥
నాయనగారూ' మఱియునింకొక విశేషమునువినుండు.
గీ॥ అసురనోరించి మగటిమి నందరకును
జావుఁ దొలఁగించు క్షాత్ర తేజమ్మునున్న
యైన వృద్ధుల పితరుల ప్రాణములకు
నడ్డపడలేనె నాదుప్రాణార్పణమున॥
కావున మీరందరును సుఖంబుగ నింటికిఁబొండు, నేనసురకా
హార మయ్యెదను. (అని తలిదండ్రుల కడ్డుపడును)

మధ్యమ—నాయనగారూ! అమ్మా! ఇటువినుండు.
అన్న చెప్పినదివింటిరికదా! అదియెంతయు కడుయుక్తియుక్తము
గాను ధర్మా విరుద్ధముగాను నున్నది. కావున నే;
చ॥ అతడు వచించుపల్కులనెయన్న యె సాకఁగనీకుటుంబముం
బితర! సమర్థుఁడీపయిని, మీసముఁడౌఁగద నాకుజ్యేష్ఠుఁడే
బ్రతుకఁగ నీతఁడేలఁ దనప్రాణముగోల్పడనాశరీరమున్
దితిజునకిచ్చి యీకులముని ల్పెద నాశశితారకంబుగఁ॥

(అని తలిదండ్రులకును అన్నకును అడ్డమువచ్చును.)

కనిష్ఠుడు—అమ్మా! నాయనా! అన్నలారా అటుకాదు మనవి వినుండు.

చ॥ గురువులుమీరు తత్సములు కూరిమియన్నలు నాకుగాన మ
ద్గురువుల రక్షణంబు కడగొట్టుసుతుండగు నాది, నేటి దు
ర్మరణదవాగ్ని కింధనము మత్తనువున్ బొనరించిగోత్ర స
త్తరువును గాచువాడ శతధాయిది శాఖలఁబ్రాకివృద్ధిగాఁ॥

గీ॥ ఎన్నియో చెవ్వగండంబు లేగనింక
యెన్నిబాల కారిష్టంబు లేగవలెనొ
ముక్కుపచ్చలారని వాఁడ మొక్కువాఁడఁ
బ్రతికిబట్ట కట్టునది యెప్పటికొ దండ్రి॥

కావున నాశరీరంబు నిరర్థకముగా నెప్పుడు వీలిపడునో, కుటుంబసంరక్షణార్థంబు దీనిని వినియోగించి సార్థకముచేయుడు, నన్నీయసుర కాహారముగా నొసఁగిమీరు యథేచ్ఛగా నింటికి పొండు. (అని అందరకడ్డమువచ్చును.)

భార్య—అయ్యో! నాచిన్నితనయా! కనుగందువగు నిన్నుచేతులార మృత్యుముఖంబునంబడవైచి నేనెట్లు బ్రతుకగలనోయి తండ్రీ! నేనిన్ను విడువజాలను (అనిగట్టిగఁ గౌగలించుకొనును.)

జ్యేష్ఠు—తమ్ములారా! యిటువినుండు కుటుంబపోషకుఁడగు తండ్రికి యాపదవచ్చినప్పుడు యుక్తవయస్సువచ్చిన జ్యేష్ఠుఁడుకాపాడవలెను, మీరందరు సుఖంబుగ నింటికిబొండు,

నేనసురకాహారమయ్యెదను. మారుమాటాడకుడు (అనివిచారించుచు)ఇదేనాకడసారిమ్రొక్కు (అనితండ్రికినమస్కరింపపోగా)

బ్రాహ్మ—అయ్యోతండ్రీ నాతరువాతనాయంతవాడవై యిల్లుదిద్దుకొనవలసినజ్యేష్ఠుఁడవు. నిన్ను నేవిడువజాలను. తండ్రీ (అని గట్టిగకౌఁగలించును.)

మధ్య—(ఆత్మగతమున) ఆహాయేమి యీవిచిత్రము. (అని ప్రకాశముగా)

గీ॥ జ్యేష్ఠతనయుఁడు తండ్రికి నిష్టుఁడయ్యె
నెలమిఁదల్లికిని గనిష్ఠుడిష్టుఁడయ్యె
నిద్దరి కనిష్ఠ మధ్యముండెవరి పాలొ
ఘటో-ఏలనీచింత నీవు నాపాలురమ్ము॥

(అనిదగ్గరకుఁబోయి పట్టుకొనును.)

(బ్రాహ్మణ కుటుంబ మంతరును గొల్లుననేడ్చెదరు)

మధ్య—అమ్మా నాయనా! సోదరులారా! విచారింపకుడు. మనలో నెవ్వరైననొక్కడు దైత్యువాత బడవలసినదేకదా! సృష్టియందేపూర్వోద్దిష్టుండనగు నేనేపోయెదను. ఏమనిన-

గీ॥ కులముమనది నిర్మాలమై కూలకుండ
నజుఁడుసృష్టించె నన్నుమధ్యముని గాఁగ
గులమురక్షింపఁ బాల్పడ్డవాడఁగాన
సంతసించుచుఁ బోయెదస్వర్గమునకు॥

మఱియును,

ఉ॥ మీపదసేవ చిక్కదిక మీఁదట బోవుచునూర్ధ్వలోకముల్
నాపయనంపుబత్తెముగ నాయన!యమ్మరొ మ్రొక్కుచుంటి నా
లోపము లెంచకం బరమలోకములొందు మటంచుఁజల్ల నా
జూపులదీవనల్సెలగ సూనుని మధ్యము నన్ను నంపరే॥

(అని పెద్దలకు సమస్కరించి తమ్ముని ముద్దుపెట్టుకొని
ఘటోత్కచునితో)

దైత్యోత్తమా! ఇదిగో నేనుసిద్ధుడనై యున్నాను. నన్నొందు గొనిపో యొఁకవో

ఘటో—అట్లయిన మధ్యమా! పోవుదమురమ్ము (అని పోవుచుందురు.

బ్రాహ్మ—గీ॥ పోవుచుంటివె పుత్రకా పోవెచుంటె
పోయియెవరును మరలని భూములకును
కడుపునిండఁగ మువ్వురఁబడసినట్టి
పడతిమీతల్లి కడుపును వెలితిజేసి॥

(అని అందరు యేడ్చుచు చాటుచాటున వెంబడింతురు.)

మధ్య—(కొంతనడచి) దానవోత్తమా కడుదప్పిగొంటిని. అనతిదూరమ్మున నున్న కొలనికింబోయి నీరువట్టుదీర్చుకొనియెదను సెలవిమ్ము.

ఘటో—(కొంచెము సంశయించి) మంచిది పోయిరము శ్రీఘ్రమురమ్ము.

మధ్య—(పోవును)

ఘటో—ఆహా! యీబ్రాహ్మణవటువు ధైర్యమేమని పొగడవచ్చును.

ఉ॥ అన్ననుదమ్మునిన్ జనకుడంబయుఁ బ్రేముడివీడకుండియున్
దన్నునిరాకరించినను దానికినల్గక యాత్మమృత్యువె
న్నన్నిరసించి సర్వకుల నాశముఁబాపఁగ నాత్మదేహమీ
పిన్నవయస్కుఁడిచ్చెఁ బహుభీకర దానవభక్షణార్థమై॥

ఇట్టి యతిలోకసత్వగుణ సంపన్నునిజాప నాకు జేతులాడకున్నవి. విప్రేతరుండొక్కఁడన్యుండు దొరకిన నీతని బ్రాణములు సంరక్షించి నాకరుణను సార్థకంబుచేకొందునుగదా! (అని ఆలస్యమును సూచించుచూ) అయ్యో! నాతల్లి పారణకాలస్యమగుచున్నదే. ఈక్షుద్రవాఁడింకను రాకున్నవాఁడు మధ్యమా! మధ్యమా! రమ్మురమ్ము. (తెరలో) మధ్యమా! మధ్యమా! అనినన్ను బిలుచుచున్నవారెవరో?

ఘటో—మధ్యమా! మధ్యమా! ఏలయాలస్యము చేయుచుంటివి.

భీము—(తొందరగావచ్చి) ఇదిగోమధ్యముఁడను వచ్చితిని నన్నేలపిలిచితివి?

ఘటో—ఏమి? నీవునుమధ్యముఁడవా?

భీము—అగును నేనుమధ్యముడను సర్వవిధముల నేనే మధ్యముండను.

గీ॥ భూతముల మధ్యముండనే భ్రాతలందు
మధ్యముఁడ సుమ్ము మఱియు నవధ్యులందు

మధ్యముఁడ నేనె యుత్సి క్త మనుజులందు
నరయ పార్థివులందు మధ్యముఁడ నేనె॥
వేయేల సర్వకార్యంబులందును మధ్యముఁడ నేనే
ఘటో—(ఆలోచించు చుండును)

బ్రాహ్మ—(చాటునుండి ఆత్మగతంబున) ఈమహాత్ము డెవరోగాని యీతనివేషభాషలుజూడ మహాసత్వసంపన్నుం డగు వీరపురుషునివలెనున్నాడు.

ఉ॥ ఏమిది మధ్యముండగుదునేనని బల్కుచు వచ్చియున్నవాఁ
డీమహనీయమూర్తియగు నేమొకో పార్థసుమధ్యముండుని
స్సీమబలాఢ్యుఁడున్ నృపతిసింహుఁడు నాదగుభీమసేనుఁడా
హామనపాలిదైవ మననామనమృత్యువులందొలంచెడున్॥

సర్వవిధంబుల నీతఁడు భీమసేనునివలె గన్పట్టుచున్నాఁడు. సమయమారసి శరణు జొచ్చెదను (అని వేచియుండెను)

మధ్య—(వచ్చి)అయ్యా! నన్నుపిలచితివా? క్షమింపుము. కఁదుబడలియుండి వడివడి రాలేకపోతిని.

ఘటో—అయిననేమిలే పోవుదమురమ్ము. (అని పోవుచుందురు.)

కొంతదూరమువారు పోయినవెనుక

బ్రాహ్మ—(చాటుగాఁజూచి భీమునికాళ్లపైబడి)

ఆ॥ వే॥ శరణు భీమసేన! శరణాగతత్రాణ
శరణుబక హిడింబగిరి విదారి!

శరణు పవనతనయ! శరణార్థిఁ గావవే
పుత్రభిక్షమిడవె పుణ్యమూర్తి ॥

భీము—బ్రాహ్మణోత్తమా! లెమ్ములెమ్ము. నీకభయ మిచ్చితిని. శీఘ్రంబుగ నీభయకారణమును దెల్పుము.

ఆ॥ వే॥ మధ్యమా యటంచునుటి బిల్చినీతోడ
ముచ్చటించి యల్లఁ బోవువాఁడు
దనుజుఁడయ్యె యతను వెనువెంటఁ గొంపోవు
పిన్నవాఁడు నాదు కన్నవాఁడు

కం॥ దనుజుఁడె కాని దయాన్విత
మనమున మాకులము నెల్ల మాపకవాఁడో
క్కని మత్తనయుని మధ్యముఁ
గొనిపోయెడి నదిగొ తల్లికుందెదుఁగంటే ॥

ఆర్తజన రక్షణంబున బద్ధకంకణుండవు. పుత్రభిక్ష మిచ్చి నా కుటుంబమును రక్షింపుము మహారాజా !

భీమ—ఏమిరక్కసుఁడావాఁడు. అప్పుడేచెప్పవైతివేమి అయినను వాఁడెందుఁబోఁగలఁడు ! నీకుమారుని సజీవునిగాఁదెచ్చినీకిచ్చెదను. (ఆత్మగతంబున) వీనిని చూచినతోడనేనాహృదయ మందేమొకోవాత్సల్యము పొడముచున్నది. రక్కసుండనియును విశేషించి బ్రాహ్మణవటువునుజంపఁ గొంపోవుచున్నాఁడనియును వినియునైనఁ గ్రోధావేశంబు కలుగకున్నది. ఆయుష్మంతుఁడగు ఘటోత్కచకుమారుండుకాడుకదా? అయినను నేపోయివారించెదను. (అని శీఘ్రముగాపోయి) ఓయి

తెరువరీ! ఆగుమాగుము [అనిపిలిచి దగ్గరకుబోయి] ఇదియేమి యన్యాయము పిలిచినిరాకరించి పోవుటన్యాయమా?

చ॥ పిలిచితి, వచ్చినాడఁ, గనిపెద్దలుపిన్నలు నావిచారముఁ
దలపవు, మాఱుపల్కకనె దారినిబోయెదు ధర్మమానె నీ
పడుచుదనంపు గర్వమొకొ బాపురె చెప్పరెనీకొకమంచిబు
ద్ధులు తలిదండ్రులప్పటముతోయ్యలిపెంచిన బిడ్డవౌదువో॥

నన్నుబిలిచినపనియేమో జెప్పకయే నిరాకరించి పోవుటన్యాయమా? యిపుడైన జెప్పుము.

ఘటో—నేను నిన్ను బిలువలేదే!

భీమ—పైపెచ్చు అసత్యమాడెద వేమి?

ఘటో—లేశమైన నావాక్యమందసత్యము లేదు.

భీము—మధ్యమా మధ్యమా! యనినీవు కేక వేయలేదా?

ఘటో—అది సత్యమేకాని యసత్యదోషము నీయందేకలదు. ఏమనిన ప్రపంచమునందు నేనేమధ్యముఁడ మఱియొకఁడు లేడనియంటివి. ఇదిగో నేపిలిచినమధ్యముఁడు నాయొద్దనేయున్నాడుచూడుము.

భీము—ఇతఁడెట్టి మధ్యముఁడు?

ఘటో—భ్రాతలందితఁడును మధ్యముఁడు.

భీము—అట్లయిన తక్కిన భ్రాతలిద్దరేరి? వారినిచూడకయాతఁడు మధ్యముడని నేనెట్లునమ్మగలను?

ఘటో—ఈవటువేసాక్షి. (అని) మధ్యమా! యథార్థమును జెప్పను.

మధ్య__ఓయిపురుషసింహా! నేనునిజముగా నాభ్రాత లలో మధ్యముఁడనే; మాతలిదండ్రులతో మేముభ్రాతలము మువ్వురము వచ్చుచుండ నీదైత్యోత్తమునిబారిపడితిమి. కాని దయార్ద్రహృదయుఁడై యీతఁడు మాయందొక్కరుని మాత్ర ముతన యాహారమునకు చేకొని దక్కినకుటుంబమునువిడిచె. తత్సమయాను సారముగా నేనితని వెంటబోవుచున్నాను.

భీము__ఏమీ! నీవుదానవుఁడవా? కావున నే నీకుపెద్ద పిన్న తారతమ్యవిచార మక్కర లేకపోయినది. పిలిచినన్ను నిరాకరించిన దాని కేమి కాని బ్రాహ్మణునిచంపుట మహాపాత కము. కావున పాపమీ బ్రాహ్మణవటువును విడువుము. నేటి కీజంతుకళేబరంబుననైన నాకలి బాపుకొందువు.

ఘటో__నాయాహారపదార్థమునువిడుచుటకంత బేలనే. విశేషించి నేడితడు యజ్ఞపశుతుల్యుఁడు కావున నేనితనిఁవిడు వజాలను.

భీము__బ్రాహ్మణవటువు పశువుగానుండదగిన యీయ జ్ఞ మేది? దాని జేయువారెవరు?

ఘటో__కేవలయజ్ఞముగాదు. మాతల్లినిన్న నుపవా సము నేడామె వ్రతపారణకై యీతనిగొనిపోవుచుంటిని.

భీము__(అట్టహాసముచేసి) ఓహోహో ఆశ్చర్య మా శ్చర్యము.

ఉ॥ దానవమందయానయట తాలిమిఁదాల్చి మహావ్రతంబుఁదా

బూనినదంట తద్వ్రతముపూర్తికి గానుపవాసమంట య

ద్దానిసమాప్తిం బారణవిధానము సన్నరహత్యయంట వ
హ్వానరవాంసమున్నదియుబ్రాహ్మణమాంసమెుశ్రేష్ఠమానచే॥
ఓయీ దనుజకుమారా! ఇట్టిపవిత్రవ్రతమును బూనిన యాపీర
మాత నామాక్షరముల వినగోరుచున్నాను.

ఘటో—మాతల్లిపేరు హిడింబ.

భీము—(ఆత్మగతంబున) నేను సంశయించిన దంతయు
యథార్థమయినది. కామరూపంబున నుండుటంబట్టి యాయు
ష్మంతుని యానవాలుపట్టలేకపోతిని. కావున నీవిచిత్రనాటక
మును మనోహరముగా ముగించెదనుగాక. (అనిప్రకాశము
గా) ఓయికుమారా! యింకొకయంశమును వినగోరుచున్నాను.
ఈసాధ్వియేమిగోరి యీవ్రతమును బూనెనో చెప్పగలవా?
నీకంటెసుపుత్రునిబడయ వలెననియా లేకయింకొకజన్మమున
వశవర్తియగు పురుషునిగోరియా ?

ఘటో—ఏమిది? యిట్లసంబద్ధ సంభాషణంబు
లాడుచుంటివి.

శా॥ ఏమీనోటికివచ్చినట్టులనుచుంటే నన్నునెవ్వానిగా
నోమూఢా మదినెంచితోచవిగనన్వోచించి నావేమెు మ
త్సామర్థ్యంబును నాదుతల్లి యుపవాసక్లిష్టయై యుండుటం
గామర్యాద నతిక్రమించు నిను జక్కంజేయ కిట్లుండెదన్॥

భీము—నన్నుచక్కచేయు మాటలటుండనిమ్ము. ఈబ్రా
హ్మణవటువును జంపుప్రయత్నమునుమానినీవంశమునునిన్నును
జక్కజేసికొనుము.

ఘటో—దొరకక దొరకక దొరికిన యీయాహార పదార్థమును విడచి పారణకై వేచియుండెడు మాతల్లి కోరికను రి త్తచేయగలనా !

భీము—బ్రాహ్మణ ర క్తము గొంతును తగులబెట్టుచు లోనికిబోవునని మీతల్లియెరుఁగదా !

ఘటో—మనుజశబ్ద వాచ్యుడింకొకడు దొరకిననీ బ్రాహ్మణవటువును వదలివేయుటకు నేనును సంసిద్ధుడనై యున్నాను. కాని (అనిఆలోచించును)

భీము—అట్లయిన నేనొకయుపాయముచెప్పెదనువినుము

ఉ॥ గోవులకుఁ ధరామరులకున్ బరపీడ తటస్థమైన నే
జీవి సహించుజూచి యలజీవికిఁ బెక్కుఘటిల్లుపాపముల్
కావున నేను క్షత్రియుడ గాయమునాయది యిత్తుమేది నీ
దేవ కుమారకున్విడచి దీవనలం గొనుమయ్య వారిచే॥

మఱియును,

గీ॥ వన్యమృగముల దినిదిని బలిసి మిగులఁ
జియ్యఁ బట్టిన నాతను శ్రేష్ఠమగుటె
పట్టిభుజియింప మీతల్లి వ్రతము లెల్ల
బడయకుండునె దృ ప్తిని బడయకున్నె॥

ఘటో—అట్లేకానిమ్ము అట్టిసందర్భము లభించునాయని నేనును దడయుచున్నాను. బ్రాహ్మణవటువునువిడచెదను. నీవు నా వెంటరావలయును. (అని మధ్యమునుజూచి) మధ్యమా నీవు

యథేచ్ఛంబోమ్ము. మాతలిసంచ్రములడలుచుండురు. వారికి నా వందనములర్పింపుము.

మధ్య—దానవోత్తమా! చిరంజీవివికమ్ము.

(అని నిష్క్రమించును.)

ఘటో—నీవును మధ్యముఁడ నంటివిక దా కావునమధ్యమా! పోవుదమురమ్ము.

భీము—అతివీర్య బలునినే వెంబడింపను. నీకుశక్తియుండెనేనినన్ను దీసికొనిపొమ్ము.

ఘటో—నీపలుకులువిననీవు నన్నుమున్నెరింగిన యట్లగపడు చున్నదేమి ?

భీము—మతేమియులేదు. నీవు నాపుత్రుడ వనియే యట్లంటిని.

ఘటో—ఏమి నేనునీపుత్రుడనా? మ్మాతల్లినితూలనాడినపుడే బుద్ధిచెప్పకపోయిన దానికీఫలమేమి! రెండునిమిషములలో నన్నియుచక్కబడును.

భీము—కోపపడకుము బాలకా! దానవక్షేత్రంబునబుట్టితివి కావున నాపలుకులు నీకర్థముకావు. ప్రజలందరుక్షత్రియులకు పుత్రులు కావున నట్లంటిని.

ఘటో—ఈవ్యర్థ సంభాషణంబులతో నేమిప్రయోజనము. మాతల్లికి పారణకాలస్యమగుచున్నది కావుననన్నను సరించిరమ్ము రాకుంటివేని నీకుభయమునుపదేశించిబాగుకొని

పోయెదను. కాపాడుకొనుటకు శక్తియుండిన నీవాయుధసహాయుడవుగమ్ము.

భీము—బలహీనుల కాయుధసహాయము కావలయును. కాని నాకాయుధంబేల? నాక క్షీణబాహువే నాకాయుధము.

ఘటో—ఈగర్వోక్తులు కట్టిపెట్టుము. ఇట్టిమాటలు నాతండ్రికి దగినవి కాని యన్యులకు తగినవి కావు.

భీము—ఎవరయ్యా నీతండ్రి ?

చ। జగముల సృష్టిచేయు జలజాతభవుండొ పురత్రయాంతకుం
 డగుహరుడో సమస్తజగదంతకుడో యముడో సురేంద్రుడో
 జగతినమాను షాద్భుతపుచర్యల నొప్పెడుకృష్ణుడేనొకో
 తగవచియింపు మిందెవరొ దానవ నీజనకుండుచూచెదన్॥

ఘటో—(మహాకోపముతో మండిపడుచు)

ఉ॥ వీరును వీరితోసములు వేవురుకూడిన గెల్వగల్గుదు
 ర్వారపరాక్రముండుగుణ వారిధి మజ్జనకుండు నీతిర
 స్కారపు బల్కులీయెడను క్షత్రియ సాగవుకట్టిపెట్టు మా
 కారము పాటివిక్రమము గల్గినరమ్మిదె యుక్కడించెదన్॥

(అని మార్కొని యుద్ధముసేయును; గెలువలేక)

ఘటో— ఆత్మగతంబున) ఈతడెవ్వడో బహు బలశాలిగాకనబడుచున్నాడు. తుదముట్ట సమరంబుచేయుటకు నాకిది సమయంబుకాదు. కావున ప్రథమసమయంబుననే నీతని గొనిపోయెదను (ప్రకాశముగా) నీవాగ్దానముచే నీవు మావంటయింటికిందేలయితివి. అట్టినీతోపోరాటమేల. బ్రాహ్మణ

వటువును విడిపించి నప్పుడు ఆతనివలె నా వెంటవచ్చెదనంటివి. కావున నట్లుచేసి నీసత్యవాక్యమును నిలుపుకొనుము.

భీమ—సరే అట్లనేచేసెదను నడువుము.

(అనిపోవు మరుబ్రాహ్మణకుటుంబముకూడ చాటునపోవుచుండును)

ఘటో—(గృహముచేరి శ్రీమునివాకిటనిలపి లోనికిపోయి) [తెరలో] అమ్మా నీయాజ్ఞ ప్రకారము నీపారణకై ఒక మానవుని తెచ్చితిని.

హిడిం—(తెరలో) అట్లనా ఏదీచూతము (అని వెలుపలకువచ్చి భీమునిచూచి) ఓయీ వెఱ్ఱినాతండ్రి! ఎవరిని తెచ్చితివి? నీకును నాకును ప్రభువే. (అని భీమునికాళ్లపై బడును.)

ఘటో—(దిగ్భ్రమచెందియుండును.)

భీమ—(హిడింబను లేవదీసి) దేవీ? అయిన యాలస్యమేమో అయినది. ఇప్పుడైన పారణకు ప్రయత్నముచేయ వేమి?

మ॥ ఉపవాసంబున స్రుక్కియుంటివిగదే యోగ్యంబు పుత్రుండు నీ
చ్యవు భోజ్యంబని దెచ్చె దీని నుపభోగ్యంబు న్వొండింజేయకే
యిపుడో కోమలి యేల నీగతి యుపేక్షింపన్ ప్రవాళాంతంబుగా
నపురూపంపు పదార్థమింకెదికొరం తయ్యో కురంగేక్షణా॥

హిడిం—నాథా! దేవరవారి కటాక్షంబు లేకుండుట నిన్నేండ్లుగా నుపవాసంబులఁ గృశింపుచుంటిని. ప్రాణనాథుని యాజ్ఞయైన నేడు మనసారపారణచేసెదను. (అని కుమారుని వంకఁదిరిగి) నాయనా! అట్లు దిగ్భ్రమచెంది నిలచెద వేమి

నీతప్పులను మన్నింపుమని మీతండ్రిగారి పాదములపయిం బడుము. తండ్రికన్నఁదప్పుల మన్నించువారెవరు?

ఘటో—తండ్రీ! అపరాధిని మన్నింపుము. (అని కాళ్లపైబడును.)

భీము—(కుమారుని లేవనెత్తి కౌఁగలించుకొని శిరంబుమూర్కొని) తండ్రీ నీయందుతప్పులనువెదకనుగాని, శీఘ్రంబుగాఁ బోయి యాబ్రాహ్మణకుటుంబమునకు నమస్కరించి, వారి యాశీర్వచనములం బడసిరమ్ము. పాపమాబ్రాహ్మణి యెంత యుత్తలపడియుండునో?

ఘటో—చిత్తముతండ్రీ! (అనిని ష్క్రమించును.)

భీము—(భార్యనుగాఢాలింగనముచేసికొని) ప్రేయసీ!

మ॥ అపరాధంబిదియానె నీతనయునందజ్ఞాక్షి! దీనంగదా
యపురూపంబను భూతపూర్వమును నిత్యాకాంక్షితంబైననీ
లపనేందుంగనగంటిఁ దేనియలు చిల్కంబల్కునీనిండు నె
య్యంపుబల్కుల్వినగంటిహాయనగ మేనంటంగనుంగంటిఁగా॥

మఱియునోవీరప్రసూ!

శా॥ నాబాహాబలమింతపాటి యనుచున్నాశత్రువుల్గాని నే
నోబింబోష్ఠి యెఱుంగ నేడు జెలిపెన్యున్మత్కుమారుండుదా
నాబింబంబగుటం బరాజయమునొందంగోరనా బుత్రుచే
నాఁబల్కన్వివరించె నాట్యరచనన్నాకు న్మనఃప్రీతిగాన్॥

హిడిం—నాథా కుర్రవాఁడు వచ్చునంతకుఁ గొంచెము విశ్రమింతురుగాని లోనికిరండు (అని నిష్క్రమింతురు.)

(ఇంతలో బ్రాహ్మణకుటుంబము ప్రవేశించును.)

బ్రాహ్మ—నాయనా చెప్పు! చెప్పు! ఆమహారాజు తానే యీయసురకాహారమయ్యెదనని నిన్ను విడిపించెనా?

మధ్య—అగును నాయనగారూ! అదియట్లే.

బ్రాహ్మ—ఆహా! ఏమి యీమహామహునికరుణారసము! గాని యీరక్కసుని జంపకయేల విడిచెనో? వీడెవ్వరినైననిట్లే వేధించును కదా!

మధ్య—ఒకవేళ నాపురుషుఁడా రక్కసునిచే భుజియింపఁబడి యుండు నేమో!

బ్రాహ్మ—అట్లొకప్పుడును జరిగియుండదు కుమారా! హిడింబాదిరాక్షసులను క్కడంచినయీభీమసేనునకీ ముక్కిడి రక్కసుండొక లెక్కయా?

మధ్య—ఏమీ నాయనగారూ! ఆయన భీమసేన మహారాజా?

బ్రాహ్మ—మరేమి! కావుననే నేనాయనను శరణుపొందినప్పుడు నీకుమారుని సజీవునిగా దెచ్చెదనని వాగ్దానము చేసెను. మఱియొక్కఁడట్లు సాహసించునా? (అనుచుండ తెరలో) ఓ బ్రాహ్మణులారా! పోకుడు (అని వినఁబడును)

(అందరును "చచ్చితిమి, చచ్చితిమని" గొల్లున యేడ్చి కలకలము చేతురు.)

బ్రాహ్మ—(కొంచెము తేరి) అయ్యో! ఈకిరాతుఁడు

మరల వచ్చుచున్నాఁడే ఆభీమసేనుని శరముఁ వేడితిమను కోపమున నీసారి మనలనందరను జంపకమానఁడు,

భార్య—అయ్యో! కుర్రలారా. ఇందేలమనలితిమి? వెంట నే దవ్వుపోయియుండిన వీనిబారికిచిక్కకయుందుమే మోకదా!

మధ్య—అమ్మా భయపడకుము క్రూరచింతతోవచ్చుచుండడని నేతలంచెదను.

భార్య—అయ్యో! రక్కసునికిఁ గ్రూరచింత కాక మఱే మియుండును నాయనా.

మధ్య—తల్లీచూడుము నన్నువిడచి నప్పుడు నాకు నమస్కరించుటయే గాక "మాతలిదండ్రు లెంత యడలుచుందురో శీఘ్రముగాబొమ్ము. వారికినా వందనములర్పింపుము" అని చెప్పెను. (ఇంతలో తెరలో) బ్రాహ్మణోత్తములారా! నన్నుజూచి భయపడకుడు నేనిదెవచ్చుచున్నాను నిలుడు. (అని వినబడును.)

మధ్య—చూచితివా! తల్లీ! మనలనుజంపువాఁడిట్లుపలుకునా! కావున భీతిల్లకుము.

ఘటో—(ప్రవేశించి) బ్రాహ్మణోత్తములారా! భీమసేనకుమారుండు ఘటోత్కచుండిదె మ్రొక్కుచున్నాఁడు. (అనిసాష్టాంగమొనర్చును.)

అందరు—[ఆశ్చర్యభయములతో] దీర్ఘాయుష్మాన్ భవ

ఘటో—భూదేవోత్తములారా! నావలన మీంచిత్తంబు చాల నుత్తలంపడియుండనోపు నన్నుక్షమింపుడు.

బ్రాహ్మ—నాయనా! గడచినదానికివగవనేల? ఎవరిని దొలిజన్మంబుల నిట్లు పరితపింపజేసితిమో, తత్ఫలమిప్పుడను భవించితిమి.

ఘటో—మీకుమ్రొక్కి మీదీవనలంది రావలసినదిగా మాతండ్రిగారాజ్ఞాపించిరి. గావుననేనిదె పోవుచున్నాను. మీరును యథేచ్ఛంజనుడు.

బ్రాహ్మ—

చ॥ వనజభవుండు మానొసటవ్రాసిన యాయువదెంత నీవునే
డెనయిక మాకునల్వురకు నిచ్చినదే పరమాయువింక నా
తనయుని నీదుతండ్రి యమదంష్ట్రలకున్ విడిపించి యిచ్చెనే
మనిజనువారమూరకస్వయమ్ముగమ్రొక్కకనామహామహున్॥

కావునమేమందరమును స్వయముగావచ్చి మాకృతజ్ఞతాను సారముగామీతండ్రిగారిని సేవించుకొనిపోయెదము మమ్ము వారియొద్దకుంగొనిపొమ్ము మహాత్మా!

ఘటో—అట్లనేరండు మాతలిదండ్రులనతి దూరముననే యున్నారు.

[అని అందరుపోవుచుందురు.]

జ్యేష్ఠు—(కొంచెమునడచినవెనుక రహస్యముగా తండ్రితో) నాయనగారూ! ఇదియొక కృత్రిమముకాదుకదా? భీమసేన మహారాజితనిని వారించి తనయాశ్రమంబునకుంబోవ జూచి యీనిశాటుఁడు మనలవంచించి యిట్లు కొనిపోవుచుండె నేమో?

బ్రాహ్మ—(రహస్యముగానే) నీయనుమానముయుక్తి యుక్తముగానేయున్నదిగాని మనంతటమనమే వెంటఁబోవు నపుడు నీసంశయమునకెడమేలేదు. అట్లనుకొనినను, మనయత్నమింకేమియులేదు.

ఉ॥ ఎవ్వనిదివ్యశక్తి తొలఁగించెనొ జాపుఘణమ్ముక్రిందఁ దా
నవ్విధియేఁబదంపడిదవానలకీలలఁద్రోయఁ నీడ్చుచో
నెవ్వరిశక్యమడ్డుపడ నీవనజాత భవాండతండముల్
మవ్వపుకందుకంబులు తమావరుఁడాడఁగ సృష్టికేళిలోఁ॥

మఱియును,

ఆ॥ వె॥ ఎప్పుడుంచు, ద్రిప్పనెన్నెన్నివిధముల
నొందుఁబడఁగఉప్పు నవఁడెఉంగు,
నోడిసెలందురాయి యుద్దియరా భూత సం
చయము సృష్టికర్త శయమునందు॥

కావున నిర్విచారముగాఁ బోవుదము.

ఘటో—(గృహముసమీపించినట్లభినయించి) అయ్యా! ఇందుమీరునిలుండు. మీరాకమాతలికంద్రులకెరిగించి వచ్చెదను. (అని తిరుగివచ్చి) అయ్యా మాతండ్రిగారి సెలవైనది లోనికిదయచేయుడు.

(అంత తెరయెత్తగా భీముడు హిడింబాసహితుఁడై యుండును)

బ్రాహ్మ—(ఆతురతతో) విజయతాం విజయతాం మహారాజో భీమసేనః

మ॥ కనుజక్షేత్రమునందుఁబుట్టియుజగత్రాణాద్యపాత్రత్వమున్
గనుపర్చెక్ ద్విజవంశనాశము తొలంగంజేసి త్వత్పుత్రుఁడీ
వనధర్మావరజత్వముందెలిపితౌ యాత్మీయ దేహార్పణం
బునభూదేవకుమారుఁగాచి మిము నే భూషింపశక్తుండనే।

భీము—భూసురో త్తమా! నమస్కరించు చున్నాను. మఱియును, తామెఱుంగనియంశములులేవు, కాని యీమహా జగన్నాటకమందు నేటివృత్తమొకచిన్నరంగమని తలంచెదను తమమనంబునకెంత క్లేశతకలిగెనోకదా. మఱియు నేఁటికిఁ ప్రొద్దుపోయినది కావున నేటికి మాయాశ్రమంబున నేడ తేరి యెల్లితమగమ్యస్థానమునకుఁబోవుదురుగాక.

బ్రాహ్మ—మహారాజ! ప్రాణదాతల యాజ్ఞోల్లంఘనము చేయుటకు నే నెంతవాఁడను. కావుననట్లనేచేసెదను.

భీము—(కుమారునిఁకై జూచి) కుమారా! ఈబ్రాహ్మణకుటుంబమును నాతిదూరంబున సరోవరప్రాంతముననున్న నాయాశ్రమంబునకుంగొనిపోయి వీరికిభోజనమజ్జనాది సత్కారంబులంజేయు నాయాజ్ఞగా సేవకులతో చెప్పుము. మేమునుమీ వెనువెంటనే వచ్చెదము.

ఘటో—చిత్తము. (అనిబ్రాహ్మణులతోనిష్క్రమించును)

భీము—ప్రేయసీ! మనయాశ్రమంబనతిదూరమున నే యున్నది. పోవుదమురమ్ము.

చ॥ బడలితివంబుజాక్షి వ్రతపారణకెంతయుఁ బ్రొద్దుపోయెను నిక్కడనెకదా మదాశ్రమము కందఫలాది తపస్విభోజ్యముల్

కుడువఁగవచ్చురమ్ము ననుగూడి వనాంతర భూములంబడం
పడి విహరింపవచ్చు బహుభంగి మనోభవచిత్రలీలలన్॥

హిడిం—ప్రాణేశ్వరా. మొదటిదికావచ్చునేమోగాని, రెండవదినాకెట్లుసిద్ధించును?

భీము—అదేమి: అట్లనెదవు.

తే॥గీ॥ భ్రాతఁజంపిన లాఁతి సంప్రీతిమెచ్చి
గ్రుచ్చి గ్రుచ్చియు మరులిచ్చి కోరుకొనిన
వరుఁడ మనుజుఁడ నానాటివాఁడఁగాన
దరుణి! ననులాఁతిఁగాఁజూడఁదగునె నీకు॥

హిడిం—ప్రాణేశ్వరా! యధార్థమువచించితిరి. నేను గోరుకొనినవారు మీరుగాని మీరుకోరుకొనినదానను నేనుగానుకదా! కనుక నే;

చ॥ కనికర మింతలేక గిరిగహ్వర ఘోరమృగావకీర్ణ కా
ననముల ద్రిమ్మరాడునను నాగరులీరలు చెట్టఁబట్టి మీ
పనిగడవంగఁ బొమ్మనుచుఁ బట్టినినన్నును వెళ్లబంపరే
"వనితతననంతఁదావలచి వచ్చిన జుల్కనగాదె యేరికిన్"॥

మఱియునోవీరవతంస!

తే॥ గీ॥ అటులఁగాక తమంతఁ దారతివ వలలఁ
దగులు మగవారె వావియుందలపఁబోరు
లెంకలై యుండి యెపుడునా లేమకూడి
గములసేయుచునుందురు సమయమరసి॥

భీము—దేవీ! నేనుజేసినదితప్పె క్షమింపుము

తే॥ గీ॥ వెలది! నీభావగర్భ గంభీరవాక్య
పేటములు నాకుస్మరశరపాటవమున
నింకనో దేవి నీకెనేలెంకనైతి
నేలుకో తప్పులన్ని సహించికొనుచు॥
(అనికాళ్లపైఁబడును.)

హిడిం— (లేవదీసి) ప్రాణేశ్వరా! సూర్యకరస్పర్శనం బునకై వేచియుండు పద్మినివలె దేవరదయ కెదురుచూచు చున్న నాయందీ యుపచారంబుల నుచితంబులుకదా! కాని యేమంటిరి? మిమ్ము నేను లాఁతిఁగాఁ జూచితినా? అట్లుకాదు; నన్నుమీకు లాఁతినిగాజేసిన కారణంబు వినుపగలవు.

భీము— దేవీ! చెపుము ఆకారణములేవో వింటము

హిడిం—నాథా! ఇందుకుచిరంజీవి నా ప్రథమకారణము వినుండు.

చ॥ సుతుఁడునా యించు సంతటనుజూ వెననున్నెడనాడఁదొల్తనుం బ్రతినవహించి తీసకదు వైళమ కానుపు గల్గినాయ భా గ్యతఁజని యింటెఁబుత్రుఁడుగుణాఢ్యుఁడు మేటిబలాఢ్యుడేయ బతినెడఁబాపఁబుట్టినయపారయశోనిధినాకుఁగాఁడాకో॥ గుం

భీము— ఏమీ! ఆయుష్మంతునే సదోషుని జేయుచు న్నావుగా? వాఁడనన్య సామాన్యబలపరాక్రమో పేతుఁడును నమరులకైన దుర్జయుఁడనియు నెఱుంగవుకాబోలు?

హిడిం— ఎఱుఁగకేమి? అందులకు సంతసించుచుంటిని

ఇందుల [illegible] పరిహ
రింపఁబడకపోవునా? [illegible] ([illegible]
కొనును)

భీము—— (దగ్గరకు [illegible]) [illegible]!
ఇటువినుము.

మ॥ పొలయల [illegible] బోడికింభర్త కం
[illegible]

[illegible]

భీము—— అపరబ్రహ్మనైనను నీకుబదులుపల్క [illegible]
[illegible] నేనట్టి [illegible] గాదని [illegible]
[illegible]

[illegible]

[illegible] (వ్యాక్షించి) నాధా! కొంచెరపడఁబోకుము [illegible]
[illegible] ప్రవాసముచే [illegible]
[illegible] ఫలకై తెంచి యురికినను [illegible]
ఇంతకాలమ్ము నేనున్న చింతలేక [illegible]
కగరకు [illegible] నింత [illegible] దేల।

[illegible]

తగదు సుమ్ము [illegible]

[illegible]

ము న్నెన్న [illegible]

[illegible] నుట [illegible]
కై నను వదలకుండుటకై నను మీరు స్వాతంత్ర్యులు కాని నన్ను [illegible]
[illegible] కారణము కలదు. అందుమీకు [illegible]
[illegible]
భీము— ఏమి నిన్న స్వతంత్రుని జేయునట్టి యుక్తి కల [illegible]

[illegible]
[illegible] మీకు కోపము వచ్చిన [illegible]
[illegible] నెల్లవినుండు.

మ॥ ఒకరా,?యిర్వ్వర, ముప్పురా, నలువురాయో చెల్లఁబై వారినీ
సకలోర్వీతలముం జయించిన మహాశౌర్య ప్రతాపాద్రినా
యకులం దాసులఁ జేసిచూపులనె యూటాడించునబ్రింపుప్ర
జ్ఞకు నిక్కానల దివ్యశక్తియెడమీ సామర్థ్యమే పాటియా

భీము— ఓహో! నీయూహ చాలదూరము పోవుచున్న దే ఇవి వట్టిభ్రమలు సుమీ ద్రౌపది పరమసాధ్వి కాని సాప త్నీమత్సరగ్రస్త దుర్మానస కాదు. కావున లేనిపోని సంశయం బులుఁ బెట్టుకొనక పోవుదముర మ్మి.

హిడిం— ముంజేతికడియమున కద్దమేలయని ప్రత్యక్ష ప్రమాణముండగా నావి వట్టిభ్రమ లెట్లగును. అయినను ముం దువచ్చిన చెవులకన్న వెనుకవచ్చిన కొమ్ములే వాడియగును కదా అట్లనే యామె యధికారంబును మిగులవాడి.

భీము— ప్రియసీ అట్లయిన ద్రౌపదీ పౌరోహిత్యంబున మనము తిరుగ వివాహమహోత్సవమనుభవింతము. అప్పుడు నీకు సంశయము పోవునా!

హిడిం— ఎట్లయిన నేమి' నన్ను కాననముల పాలుచేయ క నాగర స్త్రీలతోపాటు యేలుకొమ్మని నాధుని వేడుకొనుచు న్నాను.

భీము— ప్రేయసీ నిన్ను నే నేలుకొనుట కేమి కాని ముందు
మ॥ మరుఁడీనాడు మనోభవుండగుట లేమా! సింగిణిన్వాంచిదా
శరమేయందను వేదిలో నొదిగి యుష్మన్నర్మ వాక్యాతద్ప

క్నరపాతంబులమేను పింజవిడఁగా గాఁరించునా తాకుడుల్
భరమయ్యెం భరియింపఁ గాఁగనియవే పద్మాక్షినీకౌగిటన్॥
హిడిం—(అంతట కౌగిలించుకొనును) [అంతట తెర యె
త్తగా యాశ్రమమును బ్రాహ్మణకుటుంబమును కనబడును.]
బ్రాహ్మ—రాజేంద్రా నేఁటిరాత్రి కుంతిమీ బంధుగృహంబున
నీమాపె వివాహమహోత్సవము కావున వెంట నేపయనమయ్యె
దమని యోచించుచుంటిని. సెలవొసంగుడు పోయివచ్చెదము.
భీము—మీరు ఇచ్చవచ్చినట్లు చేయుడు మీ మధ్యమకు
మారుండు మీయొద్దికివచ్చెనుగదా! మీకింకేమి కావలెను ?
బ్రాహ్మ—మహారాజ భీమసేన!
ఆ॥ వె॥ అర్థిజనులకోర్కె లడుగక యేదీర్చు
వింత వేల్పు మొక్క భీముఁడుండ
గాదవ యెవరికైన నాదపునాభువిలోన
నొండునాకుగోర నుండునయ్య॥
అయిన నిట్లగుంగాక!
ఉ॥ భూతగణంబులోన పృథపుత్రుల లోపలమధ్యముండవై
యాతతఘోరదానవ హుతాశనకీలలఁ గ్రస్యమానుఁడౌ
నాతనయుంపు మధ్యమున నర్ఘ్యకృపామతిగాచినట్టియీ
పూతచరిత్రముం బ్రజలు భూస్థలి పాడెదుగాత భావికుల్॥
భీము—తథాస్తు. (తెరపడును)
సంపూర్ణము.



ప్రధాన పోషకులు.

మ॥రా॥రా॥ డాక్టరు. వి. వి, నరసింహంగారు, L. R. C. P. (Edibrugh.)

,, రెడ్లం శ్రీరామారావునాయుడుగారు, B. A. Tahsildar of Lanckas.

,, బుధ్ధవరపు మహాదేవుడుగారు, B. A. B. L.

,, నాళం రామలింగయ్యగారు, Merchant Cocanada.

,, ఉప్పలపాటి వెంకట అప్పలరాజుగారు, పెదబ్రహ్మదేవం.

,, శ్రీ కాకర్లపూడి వెంకటసుబ్బరాజుగారు, జగన్నాథగిరి.

ప్రకటన.



ఏతత్కార్యాలయమున విక్రయింపఁబడు గ్రంథములు.



గ్రంథము	వెల
శ్రీమద్భాగవత సారము శ్లోకములకు తెనుగు టీక, పద్యములుకలది. ...	0—4—0.
శ్రీ రామచంద్ర స్తవము ఇంకను 4 స్తోత్రములు కలవు. ...	0—2—0.
శ్రీమదాపదుద్ధారక రామచంద్రస్తోత్రము పారాయణకు తగినదియు శ్లోకములకు సరియైన పద్యములు కలది.	0—1—0.
శ్రీరాఘవేంద్రస్తోత్రము సటీకస్వాములవారి సంపూర్ణచరిత్రతో నున్నది. బళ్లారిజిల్లా డి॥ రిజిస్ట్రారు శ్రీ॥ పో॥ నరసింగరాయ విరచితము	0—4—0
సముద్రరోదనము. అత్యద్భుత నవీన కల్పన	0—3—0

పోస్టుఖర్చులు వలయువారే భరించవలెను.